మృగాళ్లున్నారు జాగ్రత్త

కామం కళ్లనే కాదు మెదడునూ మూసేస్తుంది... వావీ, వరసలు కన్పించకుండా చేస్తుంది కోరిక మనిషినే కాదు... మానవత్వాన్ని చంపేస్తుంది... చిన్నా, పెద్దా గౌరవాలను తుంచేస్తుంది... దుర్మార్గపు ఆలోచన మృగాళ్లుగా మారుస్తోంది... స్త్రీలైతే చాలు పసి పిల్లలు, వృద్ధులనే తేడా లేకుండా కాటేస్తోంది. ఆ దుర్మార్గుల మృగాలోచన వారి మెదడును మూసేసింది... మానవత్వాన్ని చంపేసింది... చిన్నారులపై అత్యాచారానికి పురికొల్పింది... మానవీయ విలువలకే సమాధి కట్టే... మనుషులమేనా అని అనుమానమొచ్చే దుర్ఘటనలు జిల్లాలో చోటుచేసుకుంటున్నాయి. మృగాళ్ల వాంఛాగ్నిలో చిన్నారులు కలువల్లా కాలిపోతున్నారు.

ఈ చిత్రంలో వ్యక్తి మదనపల్లె పట్టణంలోని ఓ కాలనీకి చెందిన రమేష్ అలియాస్ తిరుపతి (41). 2017లో ఓ బాలికపై అత్యాచారానికి యత్నించడంతో పాటు చిన్నారిపై దాడి చేసి గాయపరిచాడు. అప్పట్లో పోలీసులు నిందితుడిని అరెస్టు చేయడంతో ఇటీవల చిత్తూరు పోక్సో కోర్టు న్యాయ మూర్తి నిందితుడికి ఏడేళ్ల జైలుశిక్షతో పాటు రూ.1000 జరి మానా విధించారు.

● చిన్నారులను ● పెరుగుతున్న చిదిమేస్తున్నారు అఘాయిత్యాలు



మనతోనే ఉంటారు... పక్కనే తిరుగుతుంటారు...
కరుణను కురిపిస్తుంటారు... ప్రేమగా మాట్లాడుతుంటారు...
మన వాళ్లేనని నమ్మారో ఇక అంతే సంగతులు
ఆడ పిల్లలున్న తల్లిదండ్రులూ తస్మాత్ జాగ్రత్త మృగాళ్లున్నారు
చాక్లెట్ కొనిస్తానని నమ్మించి నలిపేయాలని ప్రయత్నించాడొకరు
చిన్నారన్న కనికరం కూడా లేకుండా లైంగిక దాడికి పాల్పడ్డాడు మరో నీచుడు
ఎనిమిదేళ్ల బాలికపై హత్యాచారానికి తెగబడ్డాడో దుర్మార్గుడు
చదువుల గుడిలోనే ప్రిన్సిపల్ భర్త రూపంలో కాటేయాలని చూశాడో కామాంధుడు.
ఇలా అడుగడుగునా మృగాళ్లు చిన్నారులను కాటేస్తున్నారు.
తాజాగా వైఎస్ఆర్ జిల్లా చక్రాయపేట మండలంలోని ఓ గ్రామంలో వరుసకు చిన్నాన్న అయిన వ్యక్తి కూతురి లాంటి ఆరేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు.

ఇలా ఒకటి... రెండు కాదు.. ఇరు జిల్లాల్లో చిన్నారులపై రోజు రోజుకు అఘాయిత్యాలు పెరుగుతున్నాయి. ఓ వైపు శిక్షలు పడుతున్నా కామాంధులు కళ్లు తెరవడం లేదు. లైంగిక దాడులతో చిన్నారుల జీవితాలను చిద్రం చేస్తున్నారు. కొంతమంది బయటకు చెప్పుకుంటే మరికొందరు పోలీసులకు ఫిర్యాదు చేస్తే తమ పరువు పోతుందని, పిల్లలు బయట తిరగడం కష్టం అవుతుందని ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో ఇలాంటి కామాంధుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే నిందితులపై కఠినంగా వ్యవహరించాలని, ఉరి వేసేలా కఠిన శిక్షలు అమలు చేయాలన్న డిమాండ్లు పెరుగుతున్నాయి.

ఇటీవల నమోదైన పోక్సో కేసుల వివరాలివి

● కలికిరి మండలంలోని ఓ గ్రామానికి చెందిన అయిదేళ్ల బాలికపై పదో తరగతి విద్యార్థి అత్యాచారానికి యత్నించాడు. చాక్లెట్ ఇస్తానని నమ్మించి తన ఇంట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు.

● కురబలకోట మండలం అంగళ్లు సమీపంలోని ఓ కల్యాణ మండపం వద్ద ఎనిమిదేళ్ల బాలికపై హత్యాచారం జరగ్గా నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిందితుడైన రఫీకి కోర్టు జీవిత ఖైదు శిక్షను విధించింది.

● మదనపల్లె పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలోని ఓ కాలనీకి చెందిన 14 ఏళ్ల బాలికపై అదే ప్రాంతంలో ఉండే యువకుడు అత్యాచారానికి యత్నించాడు. బాలిక కేకలేయడంతో స్థానికులు అడ్డుకుని అతనికి దేహశుద్ధి చేశారు.

● గాలివీడుకు చెందిన రెడ్డెప్ప (55) అంగన్‌వాడీ కేంద్రం వద్దకు వెళ్లాడు. బడి చూస్తూ ఉండమని కార్యకర్త సొంత పనిమీద పక్కకు వెళ్లింది. ఇదే అదనుగా ఓ చిన్నారిపై ఆ కామాంధుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. చిన్నారి ప్రవర్తనను గుర్తించిన తల్లిదండ్రులు విషయం తెలుసుకుని నిందితుడిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటకు పొక్కింది. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు.

● ఇటీవల లక్కిరెడ్డిపల్లిలోని ఓ బాలికల గురుకులంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ భర్త పూటుగా తాగి వచ్చి అయిదో తరగతి బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. గతంలో కూడా పది, ఇంటర్ చదివే విద్యార్థుల స్నానాల గదిలోకి దొర్జన్యంగా వెళ్లి వారిని నగ్నంగా సెల్‌ఫోన్‌లో చిత్రించినట్లు తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో ప్రిన్సిపల్, ఆమె భర్తతో పాటు మరో ఇద్దరిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

పోక్సో కేసు నమోదు చేస్తున్నాం - కొండయ్య నాయుడు, డీఎస్పీ, మదనపల్లె

చిన్నారులపై అఘాయిత్యాలు చేసే వారిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేస్తున్నాం. ప్రస్తుతం మారిన చట్టాల ప్రకారం పోక్సో కేసు నమోదైతే డీఎస్పీ స్థాయి అధికారి విచారణ చేయాల్సి ఉంటుంది. 30 రోజుల్లో విచారణ పూర్తి చేయాలి, 60 రోజుల్లో ఛార్జిషీటు వేయాల్సి ఉంటుంది. అలాగే ఏడాదిలో తీర్పు వచ్చేలా చట్టం సవరణ చేశారు. మారిన చట్టం ప్రకారం నిందితులకు సత్వరం శిక్ష పడుతుంది. చిన్నారులపై అఘాయిత్యం చేసే వారిపై కఠిన చర్యలుంటాయి.

చట్టంలో కఠిన శిక్షలున్నాయ్ - బాలజ్యోతి, న్యాయవాది, మదనపల్లె

పోక్సో (బాలల లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం) కేసు నమోదైతే శిక్షలు కఠినంగా ఉంటాయి. 3 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల వరకు జైలుశిక్ష పడుతుంది. దీంతో పాటు ఒక్కోసారి ఉరి శిక్ష, జీవితఖైదు శిక్షలు కూడా పడతాయి. ఈ నేరంలో బెయిలు ఇచ్చే అవకాశం కూడా ఉండదు. ఖచ్చితంగా శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ కేసులను విచారణ చేసేందుకు ప్రత్యేక కోర్టు ఉంది. అందులో బాధితులను విచారణ చేసే సమయంలో చిన్నారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చూస్తారు. ఒకసారి కోర్టుకు వచ్చి వివరాలు చెప్పిన తర్వాత చిన్నారి కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం ఉండదు. 18 సంవత్సరాలలోపు పిల్లలపై అఘాయిత్యం జరిగితే పోక్సో కేసులు నమోదు అవుతాయి. 14 సంవత్సరాల లోపు పిల్లలను వక్ర మార్గంలో చూడటం, లైంగికంగా దాడి చేయడం ఈ చట్టంలోకే వస్తాయి.

అలాంటి వారితో భద్రం

అసభ్యంగా మాట్లాడడం, అదే పనిగా చూడడం, విచిత్రంగా వ్యవహరించడం, చరవాణుల్లో విచిత్రమైన సందేశాలు పంపించడం, శరీరంపై వేయరాని చోట్ల చేతులు వేయడం, కావాలనే తాకడం, రెండు అర్థాలు వచ్చే విధంగా మాట్లాడడం తదితర లక్షణాలున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి.

● చెడు అలవాట్లు ఉండే వారు మద్యం, గంజాయి మత్తులో ఉండే వారు, ఇది వరకే పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు అనుమానాలున్న వ్యక్తులను దగ్గరకు రానివ్వకూడదు. తమ పిల్లలను చూస్తూ ఉండమని చెప్పి తల్లిదండ్రులు బయటికి వెళ్తారు. పిల్లలను వక్కింటి వారి ఇంట్లో వదిలిపెట్టే ముందు ఒక్కసారి ఆలోచించాలి. తెలిసిన వారు కదా, పైగా పెద్దలు కదా అని నిర్లక్ష్యం చేయరాదు. ఇప్పుడు జరుగుతున్న దారుణాల్లో చాలా వరకు వయసు పైబడిన వారే చేస్తున్నారు. ఒక్కసారి అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి.

సహకార సేవలకు వందనం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : పట్టణ ప్రజలు, ఖాతాదారుల సహకారంతో వందేళ్లుగా మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నామని సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్యాం ప్రకాశ్‌రెడ్డి అన్నారు. టౌన్‌బ్యాంకు కూడలిలోని ప్రధాన కార్యాలయంలో శత వార్షిక మహా జనసభ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మదనపల్లె పట్టణ సహకార బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలందించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. బ్యాంకు సీఈవో ప్రసాద్ వందేళ్లలో బ్యాంకు సాధించిన ప్రగతిని సభ్యులకు చదివి వినిపించారు. ఈ ఆర్థిక సంవత్సరం వరకు రూ.90.84 కోట్లు డిపాజిట్లు సేకరించినట్లు వెల్లడించారు. పట్టణ ప్రజలకు వివిధ రుణాల కింద రూ.58.86 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. రూ.111.31 కోట్లతో బ్యాంకు వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఏటా రూ.58 లక్షలు ఆదాయ పన్ను చెల్లిస్తున్నామని, రూ.1.54 కోట్లు నికర ఆదాయం ఆర్జిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో బ్యాంకు ఆడిటర్లు కె.ఎస్.ఎస్.ప్రసాద్, పి.ఎస్.చైతన్య, మేనేజర్లు సుధారాణి, జయచంద్రనాయుడు, రవిచంద్రారెడ్డి, రాధిక, రాజశేఖర్, మాజీ డైరెక్టర్లు పసుపురవి, ఎస్.ఎ.రియాజ్, మధుకర్, సయ్యద్‌ఖాన్, సోమశేఖర్, భాస్కర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సహకార బ్యాంకు ప్రగతిని చదివి వినిపిస్తున్న సీఈవో ప్రసాద్

మదనపల్లెలో కిలో టమాట రూ.60

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : టమాట దిగుబడి తక్కువగా ఉండటంతో వ్యవసాయ మార్కెట్‌లో ధరలు పైపైకి పెరుగుతున్నాయి. మదనపల్లెలో ఆదివారం అత్యధికంగా కిలో ధర రూ.50 నుంచి రూ.60 వరకు పలికింది. 25 కిలోల క్రేట్ ధర రూ.1,500 వరకు పలికిందని అధికారులు పేర్కొన్నారు. బయట రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన వర్షాలతో పంట లేకపోవడంతో ఇక్కడి టమాటాకు డిమాండ్ పెరిగింది. వారం రోజులుగా కిలో రూ.44 నుంచి కిలో రూ.50 వరకు నిలకడగా ఉన్న ధర ఆదివారం ఒక్కసారిగా పెరిగింది. స్థానిక మార్కెట్‌కు మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని శ్రీనివాసపురం, లక్ష్మీపురం క్రాస్‌ల నుంచి దిగుబడులు తీసుకొస్తున్నారు. ఏ-గ్రేడ్ కిలో రూ.52 నుంచి రూ.60 వరకు, బీ-గ్రేడ్ కిలో రూ.38 నుంచి రూ.50 వరకు పలికింది.


మార్కెట్‌కు రైతులు తీసుకొచ్చిన టమాట

ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు

రాయచోటి, న్యూస్‌టుడే : రాయచోటి కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టరు చామకూరి శ్రీధర్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. మండల, డివిజన్ స్థాయిలోనూ అధికారులు ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. స్థానికంగా సమస్యలకు పరిష్కారం లభించని అర్జీదారులు మాత్రమే కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌కు హాజరుకావాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలకు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనతో పరిష్కారం చూపాలని కోరారు.

ప్రారంభానికి క్యాథ్‌ల్యాబ్ సిద్ధం

కడప సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: కడప రిమ్స్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన క్యాథ్‌ల్యాబ్, దంత వైద్య కళాశాలలో మినీ ఆడిటోరియం, సెంట్రల్ ల్యాబ్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ సోమవారం ప్రారంభించనున్నారు. అనంతరం ఆయన ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించి అధికారులు, వైద్యులతో సమావేశమవుతారు.

గండిపడి నాలుగేళ్లు... మరమ్మతులకు ఎన్నేళ్లు?

రామసముద్రం మండలం గుంతలపేట చెరువు కట్టకు 2021లో కురిసిన భారీ వర్షానికి గండిపడింది. గత వైకాపా ప్రభుత్వం నాలుగేళ్ల పాటు గండి పూడ్చేందుకు తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు. సుమారు వంద ఎకరాలకు పైగానే ఆయకట్టు ఉంది. సాగునీరు లేక గుంతలపేట, తిరుమలరెడ్డిపల్లె గ్రామాలకు చెందిన ఆయకట్టుదారులు తమ భూములను నాలుగేళ్లుగా బీడుగా ఉంచారు. కూటమి ప్రభుత్వం సాగునీటికి ప్రాధాన్యమిస్తుండటంతో గండి పూడుస్తారని ఆయకట్టుదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని గండిని పూడ్చాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై మదనపల్లె జలవనరులశాఖ ఏఈ శ్రీధర్‌ను వివరణ కోరగా గండిని పూడ్చేందుకు అంచనా వ్యయాన్ని సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, రామసముద్రం

నకిలీ దివ్యాంగులు

- న్యూస్‌టుడే, కడప

గత వైకాపా ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొంతమంది దివ్యాంగుల జాబితాలో సామాజిక భద్రతా పింఛన్లు పొందారు. వాస్తవంగా అర్హత లేకపోయినా కాసుల కక్కుర్తితో రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకొన్నారు. మరికొందరు దళారులను ఆశ్రయించి మానసికంగా, శారీరకంగా బాగున్నా వైకల్యం ఉన్నట్లు దొంగ పత్రాలు సృష్టించారు. అధికారులు కూడా పరిశీలన చేయకుండా మంజూరు చేశారు. దర్జాగా లబ్ధిపొందారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగులకు ఇస్తున్న సొమ్మును అమాంతం రెట్టింపు చేశారు. అనర్హులు ఆయాచితంగా, అక్రమంగా మింగేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. వాస్తవమేంటి విచారణ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ నేపథ్యంలో వాస్తవ పత్రాలను పరిశీలన చేయడంతో అక్రమ బాగోతం వెలుగుచూసింది. ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా దివ్యాంగులకు ఇస్తున్న పింఛన్లను నిలిపివేయాలని కీలక నిర్ణయం తీసుకొన్నారు. ఆ జాబితాను పురపాలక, నగరపాలక, ఎంపీడీవో కార్యాలయాలకు పంపిస్తూ ఉత్తర్వులిచ్చారు.

● జిల్లాలో సెప్టెంబరు నెలకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకంలో 2,61,663 మందికి సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు చేశారు. వీరికి రూ.111.42 కోట్లు కేటాయించారు. వచ్చే నెల 1న గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది లబ్ధిదారుల ఇంటికెళ్లి పంపిణీ చేయాలని ఏర్పాట్లు చేస్తున్నారు. దివ్యాంగులు 39 వేల మంది ఉన్నారు. గత వైకాపా పాలనలో వైకల్యంతో బాధపడుతున్న వారికి నెలకు ఒక్కొక్కరికి రూ.మూడు వేలు పింఛను ఇవ్వాలని ముందుకొచ్చారు. ఇక్కడే అక్రమాలకు తెరలేపారు. నిబంధనలను తుంగలో కొంత మంది అడ్డగోలుగా అక్రమ మార్గంలో పింఛను పొందాలని ఎత్తుగడ వేశారు. సదరం శిబిరాలకు వెళ్లకుండా, అధికారికంగా వైకల్యం ఉన్నట్లు అధికారికంగా నియమించిన వైద్యుల నుంచి ధ్రువీకరణ పత్రాలు పొందకుండా అడ్డదారులు తొక్కారు. వైకాపా నాయకుల కనుసన్నల్లో కొందరు దళారుల అవతారమెత్తారు. మానసిక, శారీరక వైకల్యంతో బాధపడుతున్నారని ధ్రువీకరణ పత్రాలను తయారు చేయించారు. క్షేత్రస్థాయిలో వాలంటీర్ల ద్వారా ప్రతిపాదనలు అందటంతో అంతా నిజమేనని అధికారులు కూడా అనుమతివ్వాలని సిఫార్సు చేశారు. మొన్నటి వరకు అడిగేవారు లేకపోవడంతో ప్రజాధనాన్ని అప్పనంగా తిన్నారు. అంతా బాగున్నా దివ్యాంగుల కోటాలో పింఛను ఎలా పొందారని స్థానికుల్లో చర్చనీయాంశమైంది.



ఎన్డీయే కూటమి రాకతో వెలుగులోకి

ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా మద్దతుతో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగులకు ఆర్థికంగా భరోసా ఇవ్వాలని ముందుకొచ్చారు. వైకాపా పాలనలో ఒక్కొక్కరికి ఇస్తున్న రూ.3 వేలు నుంచి రూ.ఆరు వేలుకు పెంచారు. మంచానికి పరిమితమైన వారికి రూ.అయిదు వేలు ఇస్తుండగా రూ.15 వేలు ఇవ్వాలని కీలక నిర్ణయం తీసుకొన్నారు. నిబంధనలను తుంగలో తొక్కి లబ్ధి పొందుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో అలాంటి వారిని గుర్తించారు. వీరి ధ్రువీకరణ పత్రాలను పరిశీలన చేయాలని నిర్ణయించారు. జిల్లావ్యాప్తంగా చూస్తే 2,242 మందికి తాఖీదులు ఇచ్చారు. వీరిలో 122 మంది మాత్రమే హాజరయ్యారు. పత్రాలు తీసుకొచ్చిన లబ్ధిదారుల్లోనూ బోగస్ బాగోతం ఉన్నట్లు తేల్చారు. మిగతా వారు అసలు హాజరవ్వ లేదు. జిల్లాలో మొత్తం 2,204 మందికి పింఛన్లు నిలిపివేయాలని జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ జాబితాను నగర పాలక, పురపాలక, ఎంపీడీవో కార్యాలయాలకు రెండు రోజుల కిందట పంపించారు. సచివాలయ సిబ్బందికి ఈ సమాచారాన్ని అందజేసి పింఛన్లు నిలిపివేయాలని ఆదేశించారు. కాశినాయన మండలంలో అత్యధికంగా 259 మంది, సిద్ధవటంలో అతి తక్కువగా ముగ్గురికి పింఛన్లు రద్దు చేశారు.

దుర్వినియోగానికి అడ్డుకట్ట - రూ.1.30 కోట్లు ఆదా

అనర్హుల పింఛన్లు తొలగించడంతో నెలకు రూ.1.30 కోట్లు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట వేశారు. పక్కాగా పరిశీలిస్తే మరికొందరు అనర్హులు ఉంటారని లబ్ధిదారుల నోట వినిపిస్తోంది. దొంగ పత్రాలతో పింఛను మంజూరు చేయాలని సిఫార్సు చేసిన అధికార యంత్రాంగంపై చర్యలు తీసుకుంటారో, వదిలేస్తారో చూడాలి.

ఆత్మీయ ఆహ్వానం



గౌ॥ శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు
రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్యవిద్య శాఖ మంత్రివర్యులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్యవిద్య శాఖా మాత్యులుగా బాధ్యతలు చేపట్టి నేడు మొట్టమొదటి సారిగా కడప జిల్లాకు విచ్చేయుచున్న మా ప్రియతమ నాయకులు గౌ॥ శ్రీ సత్యకుమార్ యాదవ్ గారికి మా హృదయపూర్వక స్వాగత సుమాంజలులు.

FATHIMA INSTITUTE OF MEDICAL SCIENCES
Approved & Recognised by NMC - New Delhi, Affiliated to NTRUHS, Vijayawada, A.P.
Ramarajupalli (V & P), Pulivendula Road, Kadapa - 516 003, Ph : 08562- 200505,
Email : fims.kadapa.ap@gmail.com

(c) eenadu

హంద్రీనీవా కాలువ పరిశీలన

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట, కురబలకోట మండలాల్లోని హంద్రీనీవా కాలువను ఆ ప్రాజెక్టు ఎస్‌ఈ రాజగోపాల్ ఆదివారం పరిశీలించారు. పీటీఎం మండలం నుంచి పెద్దపంజాణి వరకు ఉన్న ఈ కాలువ విస్తరణ, అభివృద్ధి పనులను ఇటీవల ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కాలువ బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి సత్వరం మరమ్మతులు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఎస్‌ఈ ఆదేశించారు. కాలువ పనులను త్వరగా పూర్తి చేసి నీటిని పంపింగ్ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు.

జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ

బహుమతిని అందుకున్న కౌశిక్

రాజంపేట, న్యూస్‌టుడే: ఈ నెల 24 నుంచి 29 వరకు హరియాణాలో నిర్వహించిన జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో రాజంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి కౌశిక్ ప్రతిభ చూపాడు. ఈ మేరకు ఏపీ జట్టు ప్రథమ స్థానంలో నిలిచి పథకాన్ని అందుకుంది. ఇందులో మంచి ప్రతిభ కనబరిచిన కౌశిక్‌కి ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఈ మేరకు ఉమ్మడి కడప జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వై.కృష్ణమూర్తి, రమణ, హెచ్ఎం, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కడప విద్య: ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్ కోరారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ వసతిగృహాల్లో మెస్, కాస్మాటిక్ ఛార్జీలు పెంచాలని, తొమ్మిది నెలల నుంచి ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. తల్లికివందనం పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 77 రద్దు చేసి పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు న్యాయం చేసే విధంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో మార్పులు చేయాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమాకాంత్, వైఎస్ఆర్ జిల్లా కోశాధికారి సాయి, విద్యార్థులు గౌస్, సుధీర్ పాల్గొన్నారు.

అధ్యాపకుల బదిలీపై విచారణ చేపట్టాలి

అరవిందనగర్(కడప), న్యూస్‌టుడే: ఇంటర్ అధ్యాపకుల బదిలీలపై తక్షణమే విచారణ చేపట్టి అక్రమాలు, అవినీతిని వెలికితీయాలని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీశ్, నాగరాజు డిమాండ్ చేశారు. కడపలో ఆదివారం సంఘం జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగంలో బదిలీలను నిషేధించినప్పటికీ రాయలసీమ పరిధిలోని 4వ జోన్‌లో కాంట్రాక్టు అధ్యాపకుల బదిలీలు, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టుల పదోన్నతులు చేపట్టారన్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు వీటిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు నందకిషోర్, కుమార్, రమణారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

అమరావతి, పోలవరమే కాదు సీమకూ నిధులివ్వండి

ప్రొద్దుటూరులో మాట్లాడుతున్న సీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: అమరావతి, పోలవరం అభివృద్ధి మాత్రమే కాకుండా రాయలసీమ అభివృద్ధికి కేంద్రంతో నిధులు సాధించాలని సీఎం చంద్రబాబునాయుడును రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రాయలసీమ విద్యావంతుల వేదిక నాల్గో రాష్ట్ర మహాసభలు వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు పురపాలక అనిబిసెంట్ ఉన్నత పాఠశాల ఆవరణంలోని మహిళా స్వశక్తి భవనంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 44 శాతం భూములకు నీటి ప్రాజెక్టులు ఉంటే రాయలసీమలో కేవలం తొమ్మిది శాతం భూములకు మాత్రమే కట్టారన్నారు. చంద్రబాబుకు అమరావతిపై ఉన్న పట్టుదల సీమ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో ఉండాలన్నారు. సీమ అభివృద్ధికి రాజకీయాలను పక్కన పెట్టి ఇక్కడి ఎమ్మెల్యేలు, ఎంపీలు సీమ ఉద్యమాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. విభజన హామీలు అమలు తీరుపై డాక్టర్ అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ నిజమైన మానవతా ఉద్యమం ఏదైనా ఉందంటే అది సీమ నీళ్ల ఉద్యమం అన్నారు. కేంద్రం చట్టబద్ధంగా చేసిన విభజన చట్టంలో సీమకు రావాల్సిన ప్రత్యేక ప్యాకేజీ సెయిల్ ఆధ్వర్యంలోని ఉక్కు ఫ్యాక్టరీపై మాట్లాడకుండా సీమ పాలకవర్గాలు వారి ప్రయోజనాల కోసం ప్రత్యేక హోదా ఉద్యమం తెర మీదకి తెచ్చి ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. సభలో వేదిక రాష్ట్ర కో కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, అనంతపురం కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, కర్నూలు కన్వీనర్ రత్నం ఏసోబు, వైఎస్సార్ కన్వీనర్ మహమూద్‌లతో పాటు విరసం నాయకులు పాణి, వరలక్ష్మి, పద్మ, లక్ష్మీదేవి, రమణ, శ్రీనివాసులురెడ్డి, హరిత పాల్గొన్నారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

మధుసూధన్ ఆబీ ఫైనాన్స్ నందు కడప, రాజంపేటలో పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌కు జీతం 120000 + 4000, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్‌కు 12000 మాత్రమే. కడపలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు (లేడీ) కావలెను. సెల్: 77299 99264.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ / షిప్పింగ్ (థర్డ్‌పై పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం Cell: 73821 14647.

JOBS

WE ARE HIRING 05 Executives, (01) Team Leader for Field Recovery Collection in Banking Process in Tirupati & Kadapa. Experienced Candidates Required in Collection Field. Call: 99639 59864.

ప్రొద్దుటూరు HGN ఫైవుడ్ నందు పనిచేయుటకు టూల్స్ మెకానిక్, అవుట్‌డోర్ సేల్స్‌మెన్స్, ఆఫీస్‌బాయ్, అకౌంటెంట్స్, ఆఫీస్ వర్కుకు యువతి కావలెను. సెల్: 95150 89758.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను / పెషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఐదోపని వంటపని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. © 89776 39662, 89776 39663.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తలు బాక్-లిమ్స్‌లో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

లెక్కకు మించి గనులు... నిబంధనలు పట్టని ఘనులు

క్వారీల్లో అడ్డగోలు తవ్వకాలు

అస్మదీయులకు అంటకాగిన వైకాపా

భద్రతా ప్రమాణాలు పాటించని నిర్వాహకులు

మదనపల్లె మండలం 150వ మైలు సమీపంలో నిర్వహిస్తున్న క్వారీ

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : పరిశ్రమలు, గనుల్లో నిర్దేశించిన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, చట్టవ్యతిరేకంగా పేలుడు పదార్థాలను వినియోగించడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పనిచేసే కార్మికులకు ప్రాణాంతకంగా మారినా పట్టించుకునే వారే కరవయ్యారు. ప్రమాదం జరిగితే తప్ప అధికారులు స్పందించడం లేదు. ముందస్తుగా తనిఖీలు నిర్వహించే నిర్దేశిత ప్రమాణాలు పాటించేలా సంబంధితశాఖ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో ప్రమాద ఘటనలు పునరావృతమవుతున్నాయి. యాజమాన్యాల నిర్లక్ష్య ధోరణితో కార్మికులు విగత జీవులవుతున్నారు. వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో ఉల్లంఘనులకు కొదువ లేకుండా పోతోంది.

- మదనపల్లె పరిసరాల్లో లెక్కకు మించి గనులు ఉన్నాయి. ఉమ్మడి కడప జిల్లాను గనుల ఖిల్లాగా పేర్కొంటారు. అధికారుల చేతులు తడిపి అడ్డదారుల్లో అనుమతులు పొంది నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ ఎగుమతి చేస్తున్నారు. మదనపల్లె పరిసర ప్రాంతాల్లో 100కు పైబడి క్వారీలు ఉన్నట్లు అంచనా. ఇందులో యజమానులు ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించడం లేదన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం కూడా జరిగింది. ప్రధానంగా క్వారీల్లో పేలుడు పదార్థాలను వినియోగించే సమయంలో ముందుజాగ్రత్తలు చేపట్టాలి. పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలను అప్రమత్తం చేయాలి. పేలుడుకు దూరంగా ప్రజలను పంపేయాలి. కొన్ని క్వారీల్లో పేలుడుకు అనుమతి లేకున్నా చట్ట విరుద్ధంగా పేలుడు పదార్థాలు వినియోగిస్తున్నారు. క్వారీల్లో పనిచేసే కార్మికులకు మైనింగ్‌శాఖ ఆదేశాల మేరకు వారి భద్రతకు సంబంధించి హెల్మెట్, బూట్లు, అద్దాలు వంటి వాటిని సమకూర్చాలి. ఇలాంటి వసతులు ఎక్కడా కల్పించడంలేదు.

కొన్ని సంఘటనలు పరిశీలిస్తే....

- పుంగనూరు రోడ్డు వలసపల్లె పంచాయతీ పరిధిలో 150వ మైలు సమీపంలోని క్వారీలో గతంలో పేలుడు జరిగింది. ఈ ఘటనలో తమిళనాడుకు చెందిన ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురు గాయపడ్డారు. ఈ సమయంలో అక్కడ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదని అధికారుల దర్యాప్తులో తేలింది. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు సరైన రోడ్డు సౌకర్యం కూడా లేదు.
- మదనపల్లె మండలంలో బండకిందపల్లె వద్ద భారీ స్థాయిలో మైనింగ్ జరుగుతోంది. ఇందులో పనిచేస్తున్న కార్మికుడు ప్రమాదానికి గురై మరణించాడు. అంతేకాకుండా పేలుడు శబ్దానికి పరిసర గ్రామాల్లోని ఇళ్లకు పగుళ్లు వచ్చాయి. ప్రస్తుతం అక్కడ కంకర, పునాదిరాళ్లు వంటి వాటిని తయారు చేయడానికి క్వారీని వినియోగించుకుంటున్నారు.
- అమ్మచెరువుమిట్ట క్వారీలో పేలుడు జరిగి ఒక వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యారు. అతని చేతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇక్కడ బండను తీయడానికి పేలుడు పదార్థాలను వినియోగిస్తున్నారు. నివాస ప్రాంతాల్లో పేలుడు పదార్థాలను వినియోగించరాదని నిబంధన ఉన్నా నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. పేలుడు పదార్థాలను వినియోగించడం వల్ల ఆమ్మచెరువుమిట్టలో నిర్మించుకున్న ఇళ్లకు పగుళ్లు వచ్చాయి. స్థానికులంతా ఏకమై అధికారులకు ఫిర్యాదు చేశారు.
- మదనపల్లె పట్టణం పారిశ్రామికవాడలో కంటైనర్‌కు మరమ్మతులు చేస్తుండగా, ఒక్కసారిగా పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో నెల్లూరుకు చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో మరో వ్యక్తి గాయపడ్డారు. ఇదే ప్రాంతంలో ఒక కార్పొరేట్ వాణిజ్య సంస్థ బిల్డింగ్ నిర్మించడానికి అక్కడున్న బండలను తొలగించేందుకు పేలుడు పదార్థాలను వినియోగించారు. దీంతో పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలు తీవ్ర ఆభ్యంతరం తెలిపారు. పేలుడు పదార్థాలు వినియోగించడం వల్ల ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇలా తరచూ ప్రమాదాలు జరుగుతున్నా, సంబంధితశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోంది.
- మైలవరం మండలంలో జరిగే గనుల తవ్వకాల్లో జరుపుతున్న పేలుళ్ల వల్ల స్థానికంగా ఇళ్ల గోడలు నెర్రెలు చీలి పగుళ్లిస్తున్నాయని పలు గ్రామాల్లో ఆందోళనలు జరిగాయి. నేటికీ పరిస్థితి అలాగే ఉంది. ఇక్కడ పలు గనుల్లో అనధికారికంగా తవ్వకాలు జరుగుతున్నాయన్న ఆరోపణలున్నాయి.
- మైదుకూరు మండలం ముదిరెడ్డిపల్లి సమీపంలో కంకర కోసం గుట్టల్లో పేలుళ్లు జరుపుతుండడంతో సుగాలితాండాలో భీకరమైన శబ్దాలకు భూమి కంపించడంతో పాటు గోడలు నెర్రెలు చీలాయని స్థానికులు ఇటీవల ఆందోళన చేపట్టారు. ముదిరెడ్డిపల్లెకు 800 మీటర్ల దూరంలో ఉన్న గుట్టను పేల్చి హైవే పనులకు అవసరమైన కంకరను సేకరిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు.

మదనపల్లె అటవీశాఖ రేంజర్ నియామకం

బదిలీపై వెళ్తున్న మదనపల్లె అటవీశాఖ రేంజర్ మదన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సిబ్బంది

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మదనపల్లె అటవీశాఖ రేంజర్‌గా సత్య వేడులో పనిచేస్తున్న జయప్రసాద్‌రావును నియమిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న మదన్ మోహన్‌రెడ్డిని కడప స్క్వాడ్‌కు బదిలీ చేశారు. జయప్రసాద్‌రావు అనారోగ్యం కారణాలతో విధుల్లో చేరలేదు. దీంతో మదనపల్లె సామాజిక అటవీశాఖ అధికారి వేణుగోపాల్ తాత్కాలిక రేంజర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆదివారం బదిలీపై వెళుతున్న రేంజర్ మదన్‌మోహన్‌రెడ్డిని కార్యాలయం సిబ్బంది సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో డీఆర్వో మదన్‌మోహన్, ఎఫ్‌బీవోలు ప్రకాష్, త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోప్ స్కిప్పింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రాష్ట్ర స్థాయి పోటీలకు 12 మంది ఎంపిక

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శారద, కోచ్‌లు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్ఎస్ స్పోర్ట్స్ అకాడమీ ప్రాంగణంలో ఆదివారం జిల్లా స్థాయి రోప్ స్కిప్పింగ్ (తాడాట) పోటీలను నిర్వహించారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శారద నేతృత్వంలో అండర్-19 విభాగంలో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి కడప జిల్లా నుంచి 110 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆమె చెప్పారు. బాలికల జట్టు నుంచి ఎస్.సుమ, వి.వైష్ణవి, డి.జ్యోషిత, ఎస్.షకీనా, ఎ.హిమశ్రీ, పి.నాగసమంత, కె.సౌమ్య, ఎన్.వాణి, బాలుర జట్టు నుంచి డి.నితీష్‌కుమార్, కె.రెడ్డిగణేష్, జి.ప్రవీణ్‌రాజ్‌కుమార్, మధుగౌతమ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. వీరందరూ వచ్చే నెలలో పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు. అకాడమీ అధ్యక్షుడు రవిశంకర్‌రాజు, పీడీ సుబ్బరాజు, కోచ్‌లు వెంకటేష్, నరసింహ విద్యార్థులను అభినందించారు.

ధర్మయుద్ధ సభను విజయవంతం చేయండి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అక్టోబరు 6న రాయచోటిలో జరిగే మాలల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల ధరణికుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం పీలేరులో గోడపత్రాలు ఆవిష్కరించారు. రాయచోటిలో జరిగే సమావేశానికి పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. దుర్గాప్రసాద్, లక్ష్మీనారాయణ, మల్లికార్జున, బాలగంగాధర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న మాల మహానాడు నాయకులు

బాస్కెట్‌బాల్, నెట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

నెట్‌బాల్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

బాస్కెట్‌బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె బీటీ కళాశాల మైదానంలో ఎస్‌జీఎఫ్ అండర్-19 బాలబాలికల నెట్‌బాల్, బాస్కెట్ బాల్ జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు కార్యదర్శి జయరామయ్య తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి హాజరైన క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. ఇందులో గెలుపొందిన వారు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

- నెట్‌బాల్ పోటీల్లో బాలుర విభాగంలో... సందీప్‌నాయుడు, చరణ్‌తేజ, గురుమధు, ఫయాజ్, హర్షవర్ధన్, మోహన్‌రామ్, మణికంఠన్, శ్రీరామ్, హమీద్ హుస్సేన్, ప్రేమ్‌చంద్, సతీష్, జగదీష్, సుధీర్‌కుమార్, పవన్, సునీల్, జయసూర్య ఎంపికయ్యారు. బాలికల విభాగంలో పల్లవి, గిరిష్మా, దీక్షిత, జాహ్నవి, దివ్యశ్రీ, శ్రావణి, భీష్మా, దీపిక, శశికళ, లావణ్య, సింధు, పి.లావణ్యలు ఎంపికయ్యారు.
- బాస్కెట్‌బాల్ పోటీల్లో బాలుర విభాగంలో.. చరణ్‌తేజ్, వికాస్, హనుమంతు, బన్ని, అబ్దుల్లా, షాహిద్‌ఇర్ఫాన్, యశ్వంత్, జగదీష్, దీపు, సుదర్శన్, సంతోష్, ఉమ్మర్‌ఆలీ, చక్రేష్, చరణ్‌మనోజ్‌లు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో...జాహ్నవి, చరిత, మోక్షశ్రీ, గిరిష్మా, మునిసరిత, శశికళ, దీపిక, లావణ్య, సింధు, టి.భీష్మ, కౌసల్య, రిషిత, శరణ్య, అంజలి, కావ్య, భావన, గీతిక ఎంపికైనట్లు కార్యదర్శి తెలిపారు. ఈ ఎంపికలో ఎస్‌జీఎఫ్ అసిస్టెంట్ కార్యదర్శి నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు మహమ్మద్, నటరాజ్, దేవకమ్మ, రమాదేవి, అజిమ్, రెడ్డిప్రసాద్‌తో పాటు పలు ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



పోటీలు ప్రారంభిస్తున్న డీఈవో శివప్రకాష్‌రెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని డీఈవో శివప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఆదివారం నిర్వహించిన క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. పని ఒత్తిడితో మానసిక, అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. యూటీఎఫ్ ఆవిర్భవించి 50 ఏళ్ల అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జూబీర్‌లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి రాష్ట్ర స్థాయిలో అక్టోబరు 3 4, 5 తేదీలలో గుంటూరులో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

అద్దె కోసం ఆశ పడితే... అసలుకే మోసం

పెరుగుతున్న కార్ల బాధితులు

ఇప్పటి వరకు 26 వాహనాల స్వాధీనం

న్యూస్‌టుడే, కడప నేరవార్తలు

పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకున్న కార్లు

కొందరు వ్యక్తులు కార్లను అద్దెకు తీసుకుంటున్నారు. యజమానులకు రెండు నెలలు సక్రమంగా డబ్బులు చెల్లిస్తున్నారు. మూడో నెల నుంచి ఎగ్గొడుతున్నారు. దీనిపై ప్రశ్నిస్తే సమాధానం ఉండడం లేదు. గట్టిగా అడిగితే కుదువ పెట్టాం.. ఏం చేస్తారో చేసుకోండి అంటున్నారు... దీంతో యజమానులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారు. కడప నగరంలో ఈ తరహా మోసాలు ఎక్కువయ్యాయి. ఇటీవల కడప తాలూకా ఠాణా పరిధిలో శశిధర్‌రెడ్డి, జిలానీ అనే వ్యక్తులు ఇలాంటి మోసాలకు పాల్పడడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటి వరకు 34 మంది ఫిర్యాదు చేయగా, 26 కార్లను స్వాధీనం చేసుకున్నారు. కేవలం వీరిద్దరే ఇన్ని వాహనాలను కుదువపెట్టినట్లు గుర్తించి, వాటిని జప్తు చేశారు. నిందితులు గత ఆరుమాసాల నుంచి ఈ వ్యవహారం నడుపుతున్నట్లు సమాచారం.

ఒక్కొక్కరుగా బయటకొస్తున్న బాధితులు

కార్ల యజమానులు నెల తిరిగేసరికి రూ.30 వేలు అద్దె వస్తుంది కదా అని గుడ్డిగా నమ్మి మోసపోయారు. కడపకు చెందిన వీరేంద్ర కారును అద్దెకు తీసుకుని నిందితులు రెండు నెలల అనంతరం కుదవపెట్టారు. దీనిపై బాధితుడు తాలూకా ఠాణాలో ఫిర్యాదు చేశారు. తర్వాత మరికొందరు ఇలా మోసపోయామని పోలీసులను ఆశ్రయించారు. ఇప్పటికే సుమారు రూ.కోటి విలువైన వాహనాలను నిందితులు కుదవపెట్టినట్లు సమాచారం. సీఐ వెంకటేశ్వర్లు ఈ కేసును విచారిస్తున్నారు. అధికారికంగా ఇప్పటి వరకు 26 కార్లను గుర్తించగా, మరికొన్ని వాహనాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఒకే వ్యక్తి నుంచి మూడు కార్లను తీసుకుని కుదవపెట్టడం గమనార్హం. వీరి వెనుక ఎవరైనా బడా వ్యక్తుల హస్తముందా అనే విషయాలు విచారణలో తేలాల్సి ఉంది. జీవనోపాధి కోసమని కార్లను అద్దెకిచ్చి మోసపోయామని, పోలీసులు తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

ఇళ్ల నిర్మాణాల అనుమతులకు తీర్మానం

బి.కొత్తకోట,న్యూస్‌టుడే : పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించడానికి మదనపల్లె సబ్ కలెక్టర్ అనుమతిని కోరాలని హార్సిలీహిల్స్ బిల్డింగ్ సొసైటీ తీర్మానించింది. మదనపల్లెలోని ఓ సమావేశ మందిరంలో ఆదివారం బిల్డింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. కొండపై సొసైటీ కార్యాలయ భవనాన్ని కట్టడంతో పాటు ఇళ్లను నిర్మించుకోవడానికి దస్త్రాలతో దరఖాస్తులను సబ్ కలెక్టర్‌కు అందజేసి అనుమతిని పొందాలని నిర్ణయించారు. ఒక కుటుంబం నుంచి ఒకరే సొసైటీలో సభ్యులుగా ఉండాలని ఇటీవల లోకాయుక్త ఆదేశాలను జారీ చేసిన నేపథ్యంలో తదుపరి చర్యలు తీసుకోవడంపై అధికారులతో సంప్రదింపులు జరపాలని తీర్మానించారు. సొసైటీ సమావేశాలకు వరసగా మూడుసార్లు గైర్హాజరైన వారి సభ్యత్వం తొలగించాలని తీర్మానించారు. వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేసినట్లు సొసైటీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌రెడ్డి తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు డాక్టర్ పీవీగుప్తా, హరినాథరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి,నాగరాజరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, చంద్రమోహన్‌లతో పాటు పలువురు సభ్యులు ఇందులో పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

అక్రమ కట్టడాన్ని తొలగిస్తున్న జేసీబీ

ములకలచెరువు, న్యూస్‌టుడే : ములకలచెరువు మండల కేంద్రంలోని పోలీసుల స్థలంలో ఆక్రమణలను ఆదివారం పోలీసులు అధ్వర్యంలో తొలగించారు. 30ఏళ్ల క్రితం ములకలచెరువు గ్రామంలో 47 సెంట్ల భూమి పోలీసులకు కేటాయించారు. అయితే ఈ స్థలం ఆక్రమించి గృహాలు నిర్మించారు. ఈ విషయమై ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆదేశాల మేరకు సీఐలు రాజారమేష్, రాజారెడ్డి, ఎస్ఐలు గాయత్రి, లోకేష్‌రెడ్డిలు భారీ ఎత్తున బందోబస్తు మధ్య అక్రమ కట్టడాలు తొలగించారు. ఇందు భాగంగా కొందరికి రెవెన్యూ అధికారులు నోటీసులిచ్చి 15రోజులు ఖాళీ చేయాలని ఆదేశాలిచ్చారు. ఖాళీ చేయకపోతే నిర్మాణాలు తొలగింపునకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరో అక్రమ భవనాన్ని తొలగించారు. అనంతరం స్థలం చుట్టూ కంచె ఏర్పాటు చేశారు.

అంతర్రాష్ట్ర నిందితుడి అరెస్టు

రూ.28.12 లక్షల విలువైన బంగారు, వెండి నగల స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ కొండయ్యనాయుడు, పక్కన సీఐలు వెంకటరమణ, చాంద్‌బాషా, ఎస్ఐ హరిహరప్రసాద్

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : తాళం వేసి ఉన్న ఇళ్లను కొల్లగొట్టే నిందితుడిని ఆదివారం అరెస్టు చేసినట్లు మదనపల్లె డీఎస్పీ దర్బార్ కొండయ్యనాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన వివరాలు వెల్లడించారు. మదనపల్లె, ములకలచెరువు, ముదివేడు ఠాణాల పరిధిలో ఇటీవల తాళం వేసి ఉన్న ఇళ్లల్లో భారీగా చోరీలు జరుగుతున్న నేపథ్యంలో క్రైం సీఐ చంద్రశేఖర్, మదనపల్లె రూరల్ సీఐ వెంకటరమణ, ఎస్ఐ హరిహరప్రసాద్ ఆధ్వర్యంలో బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందాలు నిందితుల కోసం గాలిస్తుండగా ఆదివారం మధ్యాహ్నం మదనపల్లె మండలం కొత్తపల్లె పంచాయతీ ఈశ్వరమ్మకాలనీ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న కర్ణాటక రాష్ట్రం కో

మదనపల్లె

• మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కుమారుడు జునైద్ అక్బరీ

సీఎం సహాయనిధి అందజేత

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానపడిన బాధితుడు చాంద్‌బాషాకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5 లక్షలు మంజూరైంది. ఈ చెక్కును ఎమ్మెల్యే షాజహాన్‌బాషా కుమారుడు జునైద్ అక్బరీ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో భాజా, నాగమల్లి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్రువపత్రాల పంపిణీ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని మదనపల్లె ఒకటోపట్టణ సీఐ చాంద్‌బాషా తెలిపారు. డాక్టర్ ఏఆర్ సురేష్ ఆధ్వర్యంలో కరాటేలో రాణించిన విద్యార్థులకు బెల్ట్స్, ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు ఆత్మరక్షణ విద్యలో ప్రావీణ్యం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శివ, బ్లాక్‌బెల్ట్ విద్యార్థులు మహేశ్వర్, లాస్య, తేజిత్, చారుకేష్, ప్రజ్వల్ రాయల్, ఐమాన్, కాలేషా, ఉమ్మర్, ముహిబ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో సీఐ చాంద్‌బాషా, కరాటే శిక్షకుడు ఏఆర్ సురేష్

మేమున్నాం... మీకు తోడుగా...

(10 AM to 1 PM)
మదనపల్లె : 8008574611
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 8008574612

స్పందనకు వందనం

● మదనపల్లె మండలం కొత్త వారిపల్లె పంచాయతీ తట్టివారిపల్లెలో అధికారులు వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు. ఇక్కడ వీధి దీపాలు వెలగడం లేదని 'మేమున్నాం.. మీకుతోడుగా'లో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి దీప, కార్యదర్శి రవినాయక్‌లు సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు.

● మురుగు నిల్వ లేకుండా పారిశుద్ధ్య కార్మికులు తాత్కాలిక పనులు చేశారు. పట్టణంలోని నెమలినగర్ విస్తరణ ప్రాంతంలో కాలువలు లేక పోవడంతో మురుగు రోడ్డుపైకి రావడంపై మేమున్నాం మీకు తోడుగాలో ప్రచురితమైంది. స్పందించిన పుర అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.

● వైయస్ఆర్ కాలనీలో పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇక్కడ కాలువల్లేక రోడ్డుపైకి మురుగు వస్తుండటంపై ఈనాడులో 'దారులు అధ్వానం.. కాలువలు దుర్గంధం' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన డీఎల్‌పీవో నాగరాజు పంచాయతీ కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయించారు.

● మిషన్‌కాంపౌండ్ ప్రహరీ చుట్టూ చెత్తదిబ్బలను పురపాలకసంఘం కార్మికులు తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ సమస్య 'మేమున్నాం.. మీకుతోడుగా'లో భాగంగా ప్రచురితమైంది. స్పందించిన కమిషనర్ ప్రమీల, ఏఈ శిరీషలు స్పందించి పారిశుద్ధ్య పనులు చేయించారు.

- న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

● కలకడ దిగువవీధిలోని మురుగు కాలువను కార్మికులు శుభ్రం చేశారు. ఇక్కడున్న సమస్యపై మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి దేవేంద్ర మురుగునీటి కాలువలో చెత్తను తొలగించి, శుభ్రం చేయించేలా చర్యలు తీసుకున్నారు.

● కలకడ మహబూబ్‌నగర్‌వీధి, రాజీవ్‌నగర్‌కాలనీలలో మరమ్మతులకు గురైన వీధిదీపాలకు స్పరంచి ప్యారీజాన్, పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేయించారు. మరికొన్ని కొత్తవి ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, కలకడ**

?: పీలేరు పట్టణం మదనపల్లె మార్గం ఇందిరానగర్ మొదటి వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ అంధకారం నెలకొనడంతో ఇబ్బందిగా ఉంది. **- గన్నా ప్రభాకర్, ఇంటర్ విశ్రాంత అర్జేడీ**

✔: సమస్యను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తాం. **- గురుమోహన్, గ్రేడ్-I గ్రామ కార్యదర్శి - న్యూస్‌టుడే, పీలేరు**

వెలుగు ఏపీఎంగా మురళి

నిమ్మనపల్లె: నిమ్మనపల్లె వెలుగు ఏపీఎంగా మురళి బాధ్యతలు చేపట్టారు. బి.కొత్తకోట నుంచి బదిలీపై ఈయన ఇక్కడ విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న ఏపీఎం రజనీకుమారి గుర్రంకొండకు బదిలీపై వెళ్లారు.

ఆలయ అభివృద్ధికి కృషి

ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్యకొండ మల్లికార్జునస్వామి ఆలయ ఈవోగా మునిరాజ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఈవో రమణ బదిలీ కావడంతో మునిరాజ ఇక్కడికి వచ్చారు. ఆలయం అభివృద్ధి కృషి చేస్తామని తెలిపారు.

విద్యుత్తు నియంత్రికల మంజూరుకు వినతి

పెద్దతిప్పసముద్రం గ్రామీణ : మండలంలోని నవాబుకోట పంచాయతీ, పొంగుపల్లికి చెందిన అంజనేయరెడ్డి శనివారం సీఎం చంద్రబాబును కలిశారు. మండలంలో విద్యుత్తు నియంత్రికలకు ఇబ్బందుల పడుతున్నామని వివరించారు. వెలుగు సంఘాల్లో జరిగిన అవినీతి గురించి తెలిపారు.సమస్యల పరిష్కారానికి సీఎం ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు.

లైన్‌మెన్‌కు తీవ్ర గాయాలు

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే : విద్యుదాఘాతంలో తువ్వపల్లె లైన్‌మెన్ శివశంకర్ శనివారం సాయంత్రం తీవ్రంగా గాయపడ్డాడు. విధి నిర్వహణలో వైరు లాగుతుండగా విద్యుత్తు షాక్‌కు గురవ్వడంతో స్తంభం నుంచి కింద పడి గాయపడ్డారు. పీలేరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఎద్దు పొడవడంతో...

పెద్దతిప్పసముద్రం గ్రామీణ: మండలంలోని కాట్నగల్లు గ్రామంలో ఆదివారం ఎద్దుపొడవడంతో ఉత్తన్న తీవ్రగాయాలయ్యాయి. బాధితుడిని బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

దాడి ఘటనపై కేసు నమోదు

రామసముద్రం, న్యూస్‌టుడే : వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన నిందితులపై ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.

పిడుగుపాటుకు పాడిఆవులు మృతి

రామసముద్రం, న్యూస్‌టుడే : పిడుగుపాటుతో రెండు పాడిఆవులు మృతి చెందిన ఘటన రామసముద్రం మండల పరిధిలో చోటుచేసుకుంది. ఆర్.నడింపల్లె గ్రామపంచాయతీ దిగువబొంపల్లె సుబ్రహ్మణ్యానికి చెందిన రెండు పాడిఆవులు ఆదివారం ఉదయం పిడుగుపాటుతో మృతి చెందాయి. దీంతో తనకు రూ.1.50లక్షలు నష్టం వచ్చిందని బాధిత పాడిరైతు వాపోయారు. సమాచారం తెలుసుకున్న పశువైద్యాధికారి లారెన్స్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలకు పంచనామా చేసి నివేదిక పంపనున్నట్లు తెలిపారు. వీఆర్వో హరిబాబు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం గ్రామీణ : మండల పరిధిలో ఆదివారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దేవప్పకోట పంచాయతీ మిట్టసొంపల్లిలో టెంకాయ చెట్టుపై పిడుగు పడింది. అలాగే పలు గృహాల్లో విద్యుత్తు వస్తువులు కాలిపోయాయి.



గురుకుల బాలికలు... ఆటల్లో మెరికలు

పోటీలు ఎక్కడ జరిగినా సత్తా చాటుతున్న విద్యార్థినులు

పీలేరు గ్రామీణ, కలికిరి, న్యూస్‌టుడే : నేటి తరం విద్యార్థులు చదువుతో పాటు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణిస్తూ ప్రత్యేకత చాటుకుంటున్నారు. కలికిరి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ఇటీవల చిత్తూరు కేంద్రంగా జరిగిన ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వీరు క్రీడల్లో సత్తా చాటుతూ అందరి మన్ననలు పొందుతున్న విద్యార్థినులపై 'న్యూస్‌టుడే' స్ఫూర్తిదాయక కథనం.

ఉపాధ్యాయుల సహకారంతో...

చిన్నప్పటి నుంచి లాంగ్‌జంప్ అంటే చాలా ఇష్టం. ఉపాధ్యాయుల సహకారంతో తరచూ సాధన చేస్తున్నా. చిత్తూరులో జరిగిన పాఠశాల స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచాను. అలాగే రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికయ్యాను. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొస్తాను. **- నవవల్లవి, గురుకుల పాఠశాల, కలికిరి**

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

మా పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికవ్వడం గర్వంగా ఉంది. విద్యార్థినుల ఆసక్తిని గుర్తించి పూర్తి స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం. ప్రత్యేక సాధన చేయిస్తున్నాం. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. **- సోమశేఖర్, ప్రిన్సిపల్, కలికిరి గురుకుల పాఠశాల**

ఐపీఎస్ కావడమే లక్ష్యం

చిన్నప్పటి నుంచి అథ్లెటిక్స్ అంటే ఇష్టం. ప్రిన్సిపల్ సోమశేఖర్ ప్రోత్సాహంతో పాఠశాల విడిది సమయంలో పీఈటీ గీతా మార్గదర్శకత్వంలో అథ్లెటిక్స్‌పై సాధన చేయడం ప్రారంభించాను. చిత్తూరులో జరిగిన పాఠశాల క్రీడా పోటీల్లో పాల్గొని హాడిన్ పోటీల్లో పాల్గొన్నాను. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి అండర్-17 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. భవిష్యత్తులో క్రీడల కోటాలో ఐపీఎస్ సాధించడమే లక్ష్యం. **- చరిత, గురుకుల పాఠశాల, కలికిరి**

అయిదో రోజు కొనసాగిన దీక్షలు

వరాల గంగమ్మ ఆలయంలో దీక్ష చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : తిరుమల లడ్డూ పవిత్రతను తగ్గించేలా గత వైకాపా ప్రభుత్వం వ్యవహరించిందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా మదనపల్లెలో అయిదో రోజు ఆ పార్టీ నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. జనసేనపార్టీ రాయలసీమ ప్రాంత సమన్వయకర్త దారం అనిత అధ్వర్యంలో బైపాస్‌రోడ్డు సిరి కల్చర్ కాలనీలో వరాల గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఆలయ ప్రాంగణంలో దీక్ష చేశారు. కార్యక్రమంలో నాయకులు హరిప్రసాద్, అశ్వత్, ధరణి, అశోక్, కె.చంద్రశేఖర్, రమణ, పతి, అనిల్, ప్రసాద్, హరి, శ్రీనివాసులు, ప్రశాంతి, లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 1981-83 సంవత్సరంలో ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కళాశాలలో కలిశారు. తమ గురువులను సన్మానించారు. పూర్వవిద్యార్థినులు భారతి, ఉషా, శైలజ, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో... : బి.కొత్తకోట : హార్సిలీహిల్స్‌లో ఆదివారం పీటీఎం మండలం రంగసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో 1991-92 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు రూ.20,000 ఆర్థిక సాయం, కుట్టుమిషన్‌ను అందజేశారు. దాసరి శంకర, బాలాజీ, ప్రదీప్ కుమార్, దేవేందర్, విశ్వేశ్వరయ్య, మలారి నాగరాజులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలోకి చేరికలు

పార్టీలో చేరిన బలిజ సంఘీయులతో నాయకులు

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రం శ్రీకృష్ణదేవరాయ సేవా బలిజసంఘ నాయకులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. తిరుపతిలోని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, ఎమ్మెల్యే జంగాలపల్లె శ్రీనివాసులు, జనసేనపార్టీ మహిళా నేత దారం అనిత ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో నాయకులు బేకరి జనార్దన్, అంజప్ప, మంజునాథ్, సురేష్, హరీష్, లక్ష్మీనారాయణ, శంకరప్ప, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో శ్రమదానం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో ఆదివారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎకోప్రాజెక్టులో భాగంగా కడపలోని శ్రీహరి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు గాలిబండపై పడి ఉన్న వ్యర్థాలు, చెత్తను శుభ్రం చేశారు. అనంతరం మొక్కలను నాటారు. అటవీ ప్రాంతంలో సీడ్ బాల్స్‌ను వేశారు. బాలభటుల సంఘం హార్సిలీహిల్స్ ఇన్‌చార్జి డి.శకుంతలమ్మ, టీం లీడరు రాజేష్‌లతో పాటు విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు.

పేద రైతులకు న్యాయం చేయండి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట మండలం ముడివారిపల్లె వద్ద పేద రైతులు కొనుగోలు చేసిన భూములను వారికే దక్కేలా అధికారయంత్రాంగం చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు సూచించారు. ఆదివారం ముడివారిపల్లె సమీపంలోని భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గతంలో భూస్వాముల వద్ద రైతులు భూములను కొన్నారని, అయితే ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ తంబళ్లపల్లె ప్రాంతీయకార్యదర్శి మనోహర్‌రెడ్డి, నాయకులు జి.రమనాథ్, అష్రఫ్‌అలీలు పాల్గొన్నారు.

ప్రజాహిత కార్యక్రమాలతోనే గుర్తింపు

ప్రతిజ్ఞ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

పీలేరు, న్యూస్‌టుడే: ప్రజాహిత కార్యక్రమాలతోనే గుర్తింపు వస్తుందని వాసవీక్లబ్ గ్రేటర్ రీజియన్ ఛైర్మన్ పామిడి జయచంద్ర అన్నారు. ఆదివారం పీలేరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పీలేరు, బి.కొత్తకోట, మదనపల్లె, చిన్నగొట్టిగల్లు, కల్లూరు, కలికిరి, కందూరు వాసవీ క్లబ్‌ల సమీక్ష సమావేశం జరిగింది. క్లబ్ తరపున పేద ఆర్యవైశ్య పిల్లల చదువుకోసం ఆర్థికసహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సేవా కార్యక్రమాలు చేస్తామని సభ్యులు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో సభ్యులు పైసాని వెంకటసేనాని, జూటూరు అరవింద్‌బాబు, నరేంద్రకుమార్, బలసా వేణుగోపాల్, రేవూరి సుధీర్, పామిడి మల్లి, సురేష్, పామిడి నాగరాజు, మహిళా మండలి అధ్యక్షురాలు పామిడి మహాలక్ష్మి, తులసి పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మంత్రి మనోహర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మైపోర్స్ మహేష్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న సూపర్‌సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. ఈ మేరకు జనసేనపార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మైపోర్స్‌మహేష్ ఆదివారం తెనాలిలో కలిశారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

వాస్తు కావ్యం గ్రంథావిష్కరణ

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మదనపల్లె రచయితల సంఘం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మదనపల్లె రచయితల సంఘం కార్యాలయంలో దిగ్విజయ వాస్తుకావ్యం గ్రంథావిష్కరణ కార్యక్రమం జరిగింది. రచయిత కె.సుబ్రహ్మణ్యం నాయుడు ఈ గ్రంథాన్ని రచించారు. గ్రంథావిష్కరణ అనంతరం ఆయన్ను మరసం సభ్యులు సత్కరించారు. ఈ గ్రంథంలో వాస్తు గురించి చాలా చక్కగా రాశారని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో నాగరాజు, రామ్మోహన్‌నాయుడు, వంశీధర్, బి.శ్రీనివాసులు, జగన్మోహన్, మోహనరెడ్డి, చలపతి, ప్రసాద్‌శర్మ, నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగులకు కేశ దానం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : కాన్సర్‌తో బాధపడుతూ కురులను కోల్పోయిన వారికి విగ్గులు తయారు చేసి ఇచ్చేందుకు హెల్పింగ్ మైండ్స్ సంస్థ వారు కేశాలు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మదనపల్లె పట్టణానికి చెందిన శబరినాథ్, తేజశ్వినిల కుమార్తె సాయి మాన్య తన కేశాలను దానం చేసింది. ఇప్పటి వరకు 61 మంది కేశాలను దానం చేశారన్నారు. హెల్పింగ్ మైండ్స్ సంస్థ వ్యవస్థాపకుడు అబుబకర్ సిద్దిక్ సాయి మాన్యను అభినందించి ప్రశంసాపత్రం, పూల మొక్కను అందజేశారు.

క్రీడా మైదానం ఏర్పాటుకు వినతి

కురబలకోట: అంగళ్లులో క్రీడామైదానం ఏర్పాటు చేయాలని శాప్ ఛైర్మన్ రవినాయుడిని తెలుగు యువత నాయకుడు షేక్ అయూబ్‌బాషా విన్నవించారు. ఈ మేరకు తిరుపతిలో శాప్ ఛైర్మన్‌ను కలిసి సన్మానించారు.

ఉపాధ్యాయుడి సేవలు ప్రశంసనీయం

ఉపాధ్యాయుడు శ్రీనివాసులు దంపతులను సన్మానిస్తున్న ఎంఈవోలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, తదితరులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె మండలం టేకులపాలెం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు పెద్దపాశెం శ్రీనివాసులు సేవలు ప్రశంసనీయమని మదనపల్లె ఎంఈవోలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్ అన్నారు. ఉపాధ్యాయుడు శ్రీనివాసులు పదవీవిరమణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ.. 32 ఏళ్లుగా ఉపాధ్యాయుడిగా ఉత్తమ సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు మధుసూదన్, ఉపాధ్యాయుడు గుర్రప్పనాయుడు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కల్తీ మందులతో దెబ్బతిన్న టమాట పంట

దెబ్బతిన్న టమాట పంట

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : కల్తీ రసాయన మందులు వినియోగించడంతో తన పంట పూర్తిగా దెబ్బతిందని బాధిత రైతు జయచంద్రనాయుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు.. మదనపల్లె మండలం వేంపల్లెకు చెందిన జయచంద్ర నాయుడు అరెకరంలో టమాట పంటసాగు చేశారు. ఇందుకు రూ.1.50 లక్షలు ఖర్చు చేశారు. మొక్క పూతను కాపాడుకోవడానికి, వైరస్ సోకకుండా మదనపల్లెలోని ఓ ఎరువుల దుకాణంలో రసాయన మందులు కొని పంటకు పిచికారీ చేశారు. మరుసటి రోజు ఆకులు కాలిపోవడం, పూత రాలిపోయింది. ఈ విషయాన్ని సదరు ఎరువుల దుకాణం యజమానికి విన్నవిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికందే సమయంలో ఇలా జరగడంతో 800 క్రేట్లు టమాట దిగుబడి కోల్పోవాల్సి వచ్చిందని, దీంతో రూ.12 లక్షలు ఆదాయం కోల్పోయానని బాధితుడు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఉద్యానశాఖ అధికారి ఈశ్వరప్రసాద్‌రెడ్డిని వివరణ కోరగా.. క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టపరిధిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు

పీలేరు గ్రామీణ: పీలేరు మండలం బాలంవారిపల్లె పంచాయతీ మొరవపల్లెలో ఆదివారం గ్రామదేవత నడివీధి గంగమ్మకు పొంగళ్లు పండగ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు గ్రామదేవతకు దీలుబోనాలు సమర్పించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటపొలాలు పచ్చగా ఉండే విధంగా మొక్కులు తీర్చుకున్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉపాధ్యాయులుగా గత 32 సం॥లుగా
విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి
2023 సం॥లో ఉపాధ్యాయ దినోత్సవం
సందర్భంగా ఉత్తమ మండల ఉపాధ్యాయులుగా,
2024 సం॥లో ఉత్తమ జిల్లా ఉపాధ్యాయులుగా
అవార్డు అందుకొని, ఎందరో విద్యార్థుల
ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన
శ్రీ పెద్దపాశెం శ్రీనివాసులు గారు
నేడు పదవీ విరమణ చేయుచున్న
శుభ సందర్భంగా మా హృదయపూర్వక
శుభాకాంక్షలు.
అల్లుడు : మనుమడు : కుమార్తె :
శ్రీ పెద్దపాశెం శ్రీనివాసులు & శ్రీమతి శ్రీలత
M.A., B.Ed.,
SGT, MPUP School
టేకులపాశెం, మదనపల్లి (మం).
జ.హరిణ్

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

సీఎంను కలిసిన లక్ష్మీనారాయణ

రాజంపేట, న్యూస్‌టుడే: ఉండవల్లిలో శనివారం రాత్రి సీఎం చంద్రబాబును కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెదేపా లీగల్‌సెల్ రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు టి.లక్ష్మీనారాయణ తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రాజంపేటను జిల్లా చేయాలని, అన్నమయ్య జలాశయం పరద బాధితులను ఆదుకోవాలని కోరినట్లు చెప్పారు.

సీఎం చంద్రబాబును కలిసి సమస్యలు విన్నవిస్తున్న తెదేపా లీగల్‌సెల్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

రాజంపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉర్దూ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శాంతారాం కంటి ఆసుపత్రి సహకారంతో నేత్ర పరీక్షలు చేశారు. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గుల్జార్‌బాషా, నాయకులు అబ్దుల్‌రజాక్, షేక్ కమాల్ పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. జరియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. యువత రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టరు మహేశ్వర్‌రాజు, ఫౌండేషన్ సభ్యులు జిలాన్‌నావాజ్, ఉమర్‌ఖాజా, ఖైజర్, బాబ్జి, ఇర్షాద్, పర్వాన్, జబీర్, రామాంజనేయులు, రవి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన తెదేపా నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు, నాయకులు

వర్షాలు కురిపించాలని అమ్మవారికి బోనాలు

చిన్నమండెం, న్యూస్‌టుడే : వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆదివారం పాలేటమ్మ, మల్లూరమ్మకు భక్తులు బోనాలు సమర్పించారు. కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన గ్రామస్థులు కాలినడకన బోనాలు తీసుకొని దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలోని పాలేటమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. వర్షాలు బాగా కురవాలని, చెరువులు, కుంటలు నిండాలని పూజలు చేశారు. వండాడి గ్రామం గాండ్ల పల్లె ప్రజలు మల్లూరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

చిన్నమండెం: పాలేటమ్మకు బోనాలు తీసుకెళుతున్న రెడ్డివారిపల్లె గ్రామస్థులు

అంతర్గత రహదారులు.. ఎన్నాళ్లీ అవస్థలు

✣ క్షేత్ర స్థాయి సమస్యలపై దృష్టి కరవు ✣ జిల్లా కేంద్రంలో రాకపోకలకు ఇబ్బందులు

ఎన్జీవో కాలనీలో రాళ్లు తేలిన రహదారి

– న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

రాయచోటిలో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో నడిచేందుకు సైతం వీలులేకుండా గుంతలమయంగా ఉన్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో మట్టి రోడ్లే దిక్కు.. రాయచోటి పురపాలక పరిధిలో 34 వార్డులు, సుమారు 31 వేల నివాసాలున్నాయి. లక్షా 20 వేల వరకు జనాభా కలిగి ఉన్నారు. గత పదేళ్లుగా పట్టణం విస్తరించినా అందుకు తగ్గట్టు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి.

✦ గత రెండేళ్లలో కురిసిన భారీ వర్షాలకు, వాహనాలు రద్దీ పెరగడంతో వీధులన్నీ గుంతలు ఏర్పడ్డాయి. దీనికి తోడు నిర్వహణ లేమి అవస్థలు పెంచింది. తాగునీటి పైపులైన్లు, కుళాయి కనెక్షన్లు, భవన నిర్మాణదారులు ఇతర పనుల కోసం రహదారులను ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు. అనంతరం గోతులను పూడ్చకుండా వదిలేస్తున్నారు. దీంతో అంతర్గత రహదారులపై వాహనాలు నడపాలంటేనే వాహనదారులు వణికిపోతున్నారు.

✦ కొత్తపేట, కె.రామాపురం, ఎస్ఎన్ కాలనీ, బోస్‌నగర్, కొత్తపల్లె, రవిహాల్ వెనుక ప్రాంతం, పాత రాయచోటి, డిస్ రెడ్డెన్నవీధి, సాయిరాం వీధి, చర్చివీధి, బేతల్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఎక్కువగా ఈ పరిస్థితి కనిపిస్తోంది. రహదారుల అభివృద్ధికి 14,15 వ ఆర్థిక సంఘం నిధులు వచ్చినప్పటికీ వైకాపా హయాంలో పనులు చేపట్టకపోవడం, ఆ నిధులను వేరే పనులకు వినియోగించడంతో రహదారులు అధ్వానంగా ఉన్నాయి.

✦ పురపాలక పరిధిలో 146 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మించాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 102 కి.మీ మాత్రమే నిర్మాణం చేపట్టారు. ఇంకా 44 కి.మీ మేర సీసీ రోడ్లు నిర్మించాల్సి ఉంది. పట్టణంలో జగదాంబ సెంటర్, కె.రామాపురం, డిస్ రెడ్డెన్న వీధి, కొత్తపల్లె తదితర ప్రాంతాల్లోని కొందరు తమ ఇళ్ల ముందర సీసీ రోడ్లపై సిమెంట్ నిర్మాణాలు చేపట్టడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పురపాలక పరిధిలో రోడ్లు బాగుపడుతాయని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

పురపాలక పరిధిలో సీసీ రోడ్లు లేని ప్రాంతాల్లో రోడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. దెబ్బతిన్న సీసీ రహదారుల మరమ్మతులకు పురపాలక సాధారణ నిధులు వెచ్చించి పనులు చేపట్టాం. త్వరలోనే అంతర్గత రహదారుల నిర్మాణానికి నిధులు వచ్చే అవకాశం ఉంది.రాగానే నూతన రహదారులను నిర్మిస్తాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

- వాసుబాబు, కమిషనర్, రాయచోటి

హరినాథరెడ్డి కళాశాలకు వెళ్లే మార్గంలో గుంతలమయంగా..

నేడు జిల్లాకు మంత్రి మండిపల్లి రాక

రాయచోటి, న్యూస్‌టుడే: రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోమవారం జిల్లాకు రానున్నారని కలెక్టర్ కార్యాలయం ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఉదయం 7.45 గంటలకు తిరుపతి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 10 గంటలకు రాయచోటిలోని క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారన్నారు. ఉదయం 11 గంటలకు జరిగే మున్సిపల్ సమావేశానికి హాజరు అవుతారని తెలిపారు.

కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి వైకాపాకు లేదు

రాయచోటి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి వైకాపా నేతలకు లేదని భాజపా సీనియర్ నాయకుడు శివగంగిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్ వేంకటేశ్వరస్వామిపై భక్తి, నమ్మకం ఉంటే డిక్లరేషన్‌పై సంతకం ఎందుకు పెట్టలేదని ఆయన ప్రశ్నించారు. వైకాపా విష ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నాయకులు రాజశేఖర్‌రెడ్డి, నాగార్జున, త్యాగరాజు, చంద్రశేఖర్‌రాజు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం

రాజంపేట, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలపై అన్వీరామ పోరాటం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి పిలుపునిచ్చారు. రాజంపేటలో నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా రెండో మహాసభలో భాగంగా ఆదివారం ప్రతినిధుల సభను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని వసతి గృహాల్లో విద్యార్థులు మౌలిక సదుపాయాల్లేక అవస్థలు పడుతున్నారని.. వర్షం వస్తే ఉండలేని పరిస్థితులున్నాయన్నారు. ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, నాయకులు రాధాకృష్ణ, శివరామకృష్ణదేవరా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి

బండి కాదు జగమొండి

గాలివీడు-మదనపల్లె మార్గంలో మదనపల్లె డిపో-2 బస్సు సర్వీసులు నడుస్తున్నాయి. బస్సుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కొన్ని బస్సులు ముందుకు కదిలేందుకు మొండికేస్తున్నాయి. ఆదివారం స్థానిక బస్టాండులో ఓ బస్సు ఇంజను ఆగిపోయింది. దీంతో కండక్టరు, ప్రయాణికులు బస్సును ముందుకు నెట్టాల్సి వచ్చింది. తరచూ పాత బస్సులు ఇలాగే ఆగిపోతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. బస్సుల మరమ్మతుల నిర్వహణ సకాలంలో చేపట్టాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గాలివీడు**

సమాజ సేవకుడికి సత్కారం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే : మండల తెలుగు యువత అధ్యక్షుడు పక్కీరయ్య సేవలను గుర్తించి ఆదివారం మానవత సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యుడు వై.ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ.. పక్కీరయ్య ఇప్పటి వరకు 28 సార్లు రక్తదానం చేయడంతో పాటు ఇతరులతో రక్తదానం చేయించారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ షఫీనాయక్, మానవత సిబ్బంది పాల్గొన్నారు.

పక్కీరయ్యను సన్మానిస్తున్న మానవతా సభ్యులు

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం చెయ్యేరు నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై మన్నూరు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు మన్నూరు సీఐ రామాంజనేయులు ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు.. మండలంలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామన్నారు. రెండు రోజులుగా ఏడు వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చెయ్యేరులో ఇసుక తరలిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచడం జరుగుతుందని వెల్లడించారు.

ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

వీరబల్లి: మండల పరిధి ఓదిచీడు పంచాయతీలోని మాండవ్యనదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై మోహన్‌నాయక్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

పెనగలూరు,న్యూస్‌టుడే : మండల పరిధి కట్టావారిపల్లి పంచాయతీలో నరసయ్య నాయుడు అనే వ్యక్తి తన ఇంటి ముందు అక్రమంగా ఇసుక డంప్ ఏర్పాటు చేసుకుని ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఆదివారం డంపును సీజ్ చేసినట్లు ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఇసుక డంపును సీజ్ చేసి నరసయ్య నాయుడు, జయచంద్ర నాయుడు, జయప్రకాష్ నాయుడిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు వివరించారు.

పోక్సో కేసులో నిందితుడి అరెస్టు

గాలివీడు: గాలివీడు పోలీస్‌స్టేషన్‌లో గురువారం నమోదైన పోక్సో కేసులో ఆదివారం నిందితుడిని అరెస్టు చేశామని ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు. మండలానికి చెందిన బాలిక(14)ను ఓ వ్యక్తి (45) కిడ్నాప్ చేసి అత్యాచారం చేయగా బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తలుపులు పగలగొట్టి బంగారు చోరీ

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట పట్టణ శివారులోని భవనగిరిపల్లి ముఖద్వారానికి సమీపంలో ముదాం సుమతి అనే మహిళ ఇంట్లో ఎవరూ లేనిది చూసి దొంగలు జొరబడ్డారు. ఇంటి తలుపులను పగులగొట్టి సుమారు 60 గ్రాముల బంగారు తీసుకెళ్లినట్లు బాధితులరాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. ఆమె ఇంట్లో లేని సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఈ చోరికి పాల్పడినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

గాలివీడు న్యూస్‌టుడే: రాయచోటి మార్గం గోరాన్‌చెరువు పంచాయతీ కరిమిరెడ్డిగారిపల్లె విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలో ఆదివారం ద్విచక్రవాహనం అదుపు తప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో వీరబల్లి మండలం మట్టివడ్డిపల్లెకు చెందిన పాలకొండ్రాయుడు గాయపడ్డారు. బాధితుడు గాలివీడు నుంచి రాయచోటి వైపు వెళ్తుండగా వాహనం అదుపు తప్పిందని స్థానికులు తెలిపారు. బాధితుడిని మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.

దసరా ఉత్సవాలకు ఆహ్వానం

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేటలో అక్టోబర్ 3 నుంచి వైభవంగా నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు సంబంధించి పీరచౌడేశ్వరీదేవి ఆలయంలో నిర్వహించే ఉత్సవాలకు ఆహ్వానిస్తూ ఆలయ ప్రతినిధులు ఆదివారం తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజును కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అనంతరం వాసవీకన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో నిర్వహిస్తున్న వేడుకలకు రావాలని కోరుతూ ఆర్యవైశ్యులు ఆదివారం ఆయన ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పోలి గ్రామానికి చెందిన షేక్ ఫయాజ్ అనే వ్యక్తి ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇంటిని నిర్మించుకోవడంతో పాటు కొండపైకి దారి లేకుండా చేస్తున్నారని స్థానికులు రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవికి ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

సుండుపల్లి, న్యూస్‌టుడే : సుండుపల్లిలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో బుర్రలదిన్నెపల్లెకు చెందిన ఓ కుటుంబానికి సభ్యులు చందాల ద్వారా ఆర్థికసాయం అందజేశారు. బుర్రలదిన్నెపల్లెకు చెందిన భూమారవు చిన్నప్ప తన భార్యకు క్యాన్సర్ ఉందని శస్త్రచికిత్స చేయించేందుకు ఆర్థికసాయం అందించాలని కోరడంతో సంస్థ ఛైర్మన్ ఎం.గంగిరెడ్డి, డైరెక్టరు ఎన్.రవీంద్రనాథ్‌రెడ్డి, ఆరోగ్య కార్యదర్శి శివకుమార్, తదితరులు రూ.15వేల నగదు అందజేశారు.

మానవతా సంస్థ సేవలను ఆదర్శంగా తీసుకోవాలి

రాయచోటి, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ మానవతా సంస్థ సేవలను ఆదర్శంగా తీసుకోవాలని కెనరా బ్యాంకు మేనేజరు రామనాథరెడ్డి సూచించారు. పట్టణంలోని మానవతా సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవతా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. పేద విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని జడ్పీటీసీ మాజీ సభ్యుడు నరసారెడ్డి, తెదేపా పట్టణాధ్యక్షుడు ఖాదర్‌వలీ పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలో విద్యుత్తు దహనవాటిక ఏర్పాటుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా తిరుపతిలోని ఎస్వీ కళాశాలలో వైద్య విద్యనభ్యసిస్తున్న వెంకట శశికర్‌కు వృక్షరక్షణ సమితి అధ్యక్షుడు తులశీశ్వర్‌రెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం దాతలను సత్కరించారు. కార్యక్రమంలో మానవతా సంస్థ ప్రతినిధులు శివగంగిరెడ్డి, జయచంద్రారెడ్డి, డాక్టరు కరీముల్లా, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

దాతలను సత్కరిస్తున్న మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

అనుమతుల్లేని బాణసంచా దుకాణాలపై చర్యలు

వీరబల్లి, న్యూస్‌టుడే: రాయచోటి గ్రామీణ పరిధిలో అనుమతుల్లేని బాణసంచా దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని రాయచోటి గ్రామీణ సీఐ వరప్రసాద్ పేర్కొన్నారు. వీరబల్లిలోని బాణసంచా దుకాణాలను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిబంధనల మేరకు గోదాములు ఏర్పాటు చేశారా లేదా అని ఆరా తీశారు. లెసెన్సుల ప్రకారం సరుకు నిల్వ చేసుకోవాలని కోరారు. ఆయనతో పాటు ఎస్సై మోహన్‌నాయక్, పోలీసులు పాల్గొన్నారు.

వీరబల్లిలో బాణసంచా దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సీఐ వరప్రసాద్

వివాదాస్పద స్థలం పరిశీలన : మండలంలోని సోమవరం గ్రామం కమ్మపల్లిలో వివాదాస్పద స్థలాన్ని గ్రామీణ సీఐ వరప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరువర్గాలను పిలిచి దస్త్రాలు పరిశీలించారు. ఇరువురు గొడవ పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

మనగుడి ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలు

రాజంపేట, న్యూస్‌టుడే: దసరా మహోత్సవాల్లో భాగంగా రాజంపేట పట్టణం మన్నూరులోని ఉదయగిరి ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించే వేడుకల్లో భాగంగా తితిదే ధర్మప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో మనగుడి ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆ విభాగం జిల్లా కార్యక్రమ నిర్వహణాధికారి గోపిబాబు తెలిపారు. ఈ మేరకు గోడపత్రాలను, దసరా ఉత్సవ కరపత్రాలను ఆదివారం ఆలయ నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా అక్టోబరు 11న లక్ష కుంకుమార్చన, సామూహిక లలితా సహస్రనామ పారాయణం, 12న ధర్మాచార్యులు గంగనపల్లి వెంకట రమణ విజయదశమి విశిష్టతను వివరిస్తారని ఆయన తెలిపారు.

మనగుడి గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న తితిదే ధర్మప్రచార పరిషత్తు అధికారి గోపిబాబు, భక్తులు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

స్థానికులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సుండుపల్లి, న్యూస్‌టుడే : ప్రజలకు న్యూరో వైద్యసేవలందించాలనే సంకల్పంతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు వాయల్పాటి వాండ్లపల్లెకు చెందిన వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. సుండుపల్లిలోని వశిష్ట ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన వైద్యశిబిరంలో తిరుపతిలోని వినూత్న న్యూరో ఆసుపత్రి వైద్యులు ప్రసాదరెడ్డి, వినూత్న శిబిరంలో పాల్గొని వైద్యసేవలు అందించారన్నారు. శిబిరంలో సుండుపల్లి, వీరబల్లి మండలాలకు చెందిన సుమారు 200 మందికి వైద్యసేవలందించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంతమో 2 రవీంద్రనాయక్, వశిష్ట పాఠశాల నిర్వాహకుడు పెద్ద రెడ్డెయ్యరాజు, ఉపాధ్యాయులు, బంధువులు పాల్గొన్నారు.

జీవన విధానంలో మార్పులతో వ్యాధులు దూరం

రాయచోటి, న్యూస్‌టుడే : జీవన విధానంలో స్వల్ప మార్పులతో గుండె జబ్బులకు దూరంగా ఉండొచ్చని ప్రముఖ వైద్యుడు డాక్టరు భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రోటరీ క్లబ్ బృందం ఆదివారం ఆయనను ఘనంగా సత్కరించారు. సంతోషం, సంతృప్తి పుష్కలంగా ఉన్న వారిలో గుండె జబ్బులు రావడం అరుదుగా ఉంటుందన్నారు. వైద్యులు నిత్యం రోగులకు సేవలందించడం అభినందనీయమని రోటరీ క్లబ్ నాయకులు పేర్కొన్నారు.

వైద్యుడు భాస్కర్‌రెడ్డిని సత్కరిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

మామిడి మొక్కలు తొలగించారని ఆవేదన

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే : రాయచోటి మండలం నక్కవాండ్లపల్లెకు చెందిన రైతు డేరంగుల రామచంద్రకు చెందిన తోటలోని 40 మామిడి మొక్కలను పక్క పొలానికి చెందిన మహేశ్వర్‌రెడ్డి వర్గీయులు ఆదివారం నరికివేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. స్థలవివాదం కోర్టులో విచారణలో ఉండగానే మొక్కలు తొలగించినట్లు వాపోయారు. మొక్కలు తొలగించడమే కాకుండా తోట చుట్టూ ఉన్న కంచెను కూడా యంత్రంతో తొలగించినట్లు పేర్కొన్నారు.

మిహీరాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు : రైల్వేకోడూరు

E.P.No.17/2018 in O.S.No. 6/2018

పడెదం క్రిష్ణయ్య, తండ్రి రాగయ్య, డి.నెం. 1/8, పొట్టశ్రీరాములు వీధి, రైల్వేకోడూరు, కడప జిల్లా. ...డిక్రీ హోల్డర్

Vs

దండు సునీత, భర్త ఇరగలి పార్థసారథి & తండ్రి దండు ముదుగేషన్‌రెడ్డి, డి.నెం. 5-12-82, రామ్‌నగర్, రైల్వేకోడూరు, కడప జిల్లా ... జడ్జిమెంట్ డెటార్

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా పైన చెప్పిన డిక్రీ హోల్డర్, జడ్జిమెంట్ డెటార్‌కు చెందిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిస్టరు తాకట్టు పొంది, రాజశ్రీ కోర్టు ద్వారా ప్రిలిమినరి మరియు ఫైనల్ డిక్రీలు పొంది, డిక్రీ హోల్డర్ బాకీ మొత్తమును ఖర్చులతోటి వసూలు చేసుకొనుటకు కోర్టు ద్వారా అనుమతి పొంది ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **21.10.2024**వ తేదీన ఉ॥ 10.30 గంటలకు రాజశ్రీ వై చెప్పిన కోర్టులో వేలం వేయలకునని తెలియజేయడమైనది.

SCHEDULE

ITEM No.I : Mangalore tiled house bearing D.No. 8/196 with Vacant site situated at Kadapa District, Pullampet Sub District, Kodur Mandal, Kodur Village, Kodur Grama Panchayat, Kodur Village Lands, Sy. No. 714-4, Ram Nagar Residential area, 8th Ward. **Boundaries : East :** Vacant Site of Respondent/ Defendant, **West :** Panchayat Road, North : 6 feet Sandhu Rastha, South: Tiled house and Vacant site of Respondent/Defendant. **Measurements:** Vacant Site : **East - West :** 26 1/4 feet (7.96 meters), **North - South :** 45 feet (13.65 meters) in 131 1/2 Square yards. **Mangalore Title House :** East -West : 18 feet, North- South : 45 feet in 810 Square feets consisting doors, Almerahs, Electrical fittings with house service connection No. 2140. **Value : Rs. 1,00,000/-**

ITEM No. II : Mangalore tiled house bearing D.No. 8/196 with vacant site situated at Kadapa District, Pullampet Sub-District, Kodur Mandal, Kodur Village, Kodur Grama Panchayat, Kodur Village Lands, Sy.No. 714-4, Ram Nagar Residential area, 8th ward. **Boundaries : East :** Vacant Site of Respondent/Defendant, **West :** Panchayat Road, **North :** Tiled house and Vacant site of Respondent/ Defendant, **South :** Panchayat Road. **Measurements : Vacant Site : East - West :** 26 1/4 feet (7.96 meters), **North-South :** 45 feet (13.65 meters) in 131 1/2 Square yards. **Mangalore Title House : East - West :** 18 feet, **North - South :** 45 feet in 810 Square feets Consisting doors, Almerahs, Electrical fittings with house service Connection No.2140. **Value : Rs.50,000/-**

By Order of the Court

ఎస్.మధుసూధనరావు, అడ్వకేట్, రైల్వేకోడూరు.

(c) eenadu